# మానుకొనేవారి సమస్యను పరిష్కరించడం

ఈ పాఠాల పరంపరలో యింతవరకు నాయకత్వం పట్ల బైబిలు ఉద్దేశాన్ని తెలియపరిచాం. మరియు సంఘనాయకులకు అవసరమైన అనేక నేర్పులను గూర్చిన పరిచయాన్ని యిచ్చాం. ఈ మూడవ భాగంలో, సంఘనాయకులు ఎదుర్కొనే బహు సాధారణమైన సవాలును గూర్చి చదువుదాం (కొందరు వీటిని సమస్యలని పిలువవచ్చు).

సంఘంలోని నాయకత్వంపై వ్రాయబడిన పుస్తకాలు తగినంత ఆచరణయోగ్యమైనవి కాకపోవచ్చు. వాటిని చదివిన తరువాత, "నేనిప్పుడు ఎదుర్కొనే సమస్యను పరిష్కరించడానికి యిది ఎలా సహాయపడుతుంది?" అని సంఘనాయకుడు అడుగవచ్చు. ప్రతి సంఘ సమస్యకు పరిష్కారం ఎవడూ యివ్వలేడనేది విదితమైనా, ఈ పాఠాలు ఆ ప్రశ్నకు జవాబుగా ఉద్దేశింపబడ్డాయి.

సంఘంలో మానుకొనేవారి సమస్య అనే సవాలును మొదటిగా మనం యిందులో చర్చించుదాం.[1]

## పెద్ద సవాలు

నమ్మకస్థులుకాని సభ్యులులేని స్థానిక సంఘం ఏదీ ఉండదు. క్రొత్త నిబంధనలో భ్రష్టత్వమనే దానికి అవకాశం ఉంది, అది వాస్తవం కూడా. పడిపోకుండ ఉండాలని క్రైస్తవులు హెచ్చరింపబడ్డారు (1 కొరింథీ. 10:12; హెబ్రీ. 6:4-6), మరియు కొందరు పడిపోయినట్టు చెప్పబడింది (గలతీ. 5:4; యాకోబు 5:19, 20). అది వాస్తవంకూడా; మారిన వారిలో రమారమి 50 శాతంవరకు కూడా పడిపోవచ్చు. చాల కాలంగా సంఘం ఉన్న స్థలాల్లో సభ్యులెంతమంది ఉన్నారో దాదాపు అంతమంది యిప్పుడు అపనమ్మకస్థులుగా ఉండే వీలుంది.

ఇది కేవలం సమస్య మాత్రమే కాదు; ఇది విపత్తు. ప్రభువుకు ఎన్నడు విధేయులు కానివారికంటే, క్రైస్తవులై, ఆ తరువాత పడిపోయిన వారు మరి ఎక్కువైన దుస్థితిలో ఉన్నట్టు బైబిలు తెలుపుతోంది (2 పేతురు 2:20-22). నీ సొంత కుటుంబంలోనుండే ఒక సహోదరునో,

సహోదరినో, పోగొట్టుకొంటే ఎలా ఉంటుందో ఉహించు! ఆత్మ సంబంధమైన నీ సహోదరుడు పడిపోతే కూడా అలాగే జరుగుతుంది!

రక్షింపబడినవారిని నిలుపుకునే పనిని ఎక్కువ స్థానిక సంఘాలు తక్కువగా పట్టించుకుంటాయి. క్రొత్త సభ్యులను ముఖ ద్వారంగుండా వారు ఆహ్వానిస్తారు, వెనుక దార్వంగుండా వారిని పోగొట్టుకొంటారు. వెనుక ద్వారాన్ని మనం మూసివేయాలి!

ఈ సమస్యను పరిష్కరించడానికి మనం ఏమి చేయగలం? పరిష్కారానికి ఒక మార్గాన్ని హెబ్రీ. 10:19-25లో కనుగొనగలం.

పడిపోయే అపాయంలో ఉన్న క్రైస్తవులకు హెబ్రీయుల పత్రిక వ్రాయబడింది. సత్యంనుండి తొలిగి పోకుండునట్లు వారు హెచ్చరింపబడ్డారు (2:1), "జీవముగల దేవుని విడిచి పోవునట్టి విశ్వాసములేని దుష్ట హృదయాన్ని గూర్చి వారు హెచ్చరింపబడ్డారు" (3:12), అవిధేయతవలన పడిపోయిన ఇశ్రాయేలీయుల విషయం వారు జ్ఞాపకం చేయబడ్డారు (4:11), మారుమనస్సు పొందలేని పరిస్థితివరకు దిగజారకుండునట్టు వారు హెచ్చరిక చేయబడ్డారు (6:4-8). (6:7, 8; 10:26-31; 10:35; 10:39; 12:15-17.)

భ్రష్టత్వపు స్వభావం వింతైన బోధలతో కూడియుంది (13:7-10); సాధారణంగా అది ఎలా భావించబడుతుందంటే - మొదట యూదులైన వారు యూదామతాన్ని విడిచి క్రైస్తవులైనట్టున్నూ, తిరిగి వారు మోషే ధర్మశాస్త్రాన్ని అవలంభించే అపాయంలో ఉన్నట్టునూ వారు ఈ పత్రికను పొందినట్టు భావించబడుతోంది.

అది కేవలం సిద్ధాంతపరమైన భ్రష్టత్వం మాత్రమేకాదు, ఆచరణలో సహితం అది భయపెట్టబడింది. వారు "మందమతులుగా" ఉండే అపాయం ఉంది (6:12). వారు ఉత్సాహం లేనివారుగా, అక్కరలేనివారుగా మారే అపాయముంది; ఆ రచయిత యిలా అన్నాడు; "కాబట్టి వడలిన చేతులను సడలిన మోకాళ్లను బలపరచుడి" (12:12). వారు ఎదుగవలసినంతగా ఎదుగలేదు (5:11-14), మరియు వారిలో కొందరు కూడికలకు కూడా మానుకొంటున్నారు (10:25).[2]

వారి పరిస్థితి బాగుగా తెలిసినదానిలా కన్పిస్తుంది. హెబ్రీయుల రచన పరిష్కరించే లాటి పరిస్థితి నేటి సంఘనాయకులు ఎదుర్కొనక పోవచ్చు. అయితే మరో విధంగా భ్రష్టత్వపు అపాయంలో ఉన్న క్రైస్తవుల వర్ణన నవీన స్థానిక సంఘాలను గూర్చియే మాట్లాడినట్టు అనిపిస్తుంది. అందువలన, హెబ్రీయులలో ప్రతిపాదించబడిన పరిష్కారం, అందులో ప్రత్యేకించి 10:19-25లో వివరించబడింది నేటి పరిస్థితికి తగినదిగా కన్పిస్తుంది. మానుకొనే వారి సమస్యను పరిష్కరించడానికి ఈ లేఖన భాగం ఏమి చెప్పుతుంది?

## సరియైన ఉపదేశం

మొదటిగా, స్థానిక సంఘం సరిగా ఉపదేశింపబడాలని అది తెలుపుతుంది.

హెబ్రీయులకు రచన "శ్రేష్ఠమైన" అనే భావాన్ని నొక్కిపలుకుతుంది. మోషే ధర్మశాస్త్రంకంటే క్రీస్తు ప్రభువు ఆయన మార్గము అన్ని విషయాల్లో మిన్నయైయున్నది. శ్రేష్ఠముగా పలుకు వ్యక్తి మనకున్నాడు (1:1, 2). ధర్మశాస్త్రం ఎవరిద్వారా పలుకబడిందో (2:2) ఆ దేవుని దూతలకంటే

ఆయన ఎంతో శ్రేష్ఠుడు (1:4-14). ఆయన మోషేకంటే శ్రేష్ఠుడు (3:3), మరియు ఆయన యాజకత్వము లేవీయ యాజకత్వంకంటే శ్రేష్ఠమైనది (7:7, 15, 16, 23-28). ఆయనద్వారా మనకు శ్రేష్ఠమైన నిరీక్షణ (7:19), శ్రేష్ఠమైన వాగ్దానములతో (8:6) నియమింపబడిన శ్రేష్ఠమైన నిబంధన (7:22; 8:6, 7), శ్రేష్ఠమైన బలులు ఉన్నాయ్ (9:9, 10, 12-14, 23; 10:1-4, 10-18). ఆయన శ్రేష్ఠమైన గుడారములో సేవ చేయుచున్నాడు (9:11, 23, 24; 12:18-24).

కనీసం కొందరి పాఠకులయొక్క తప్పుడు భావాలను తప్పుగా రుజువు చేయడానికి ఈ ఉపదేశము చిత్రింపబడిన మాట విదితమే. 10:19-25 కన్పించే హెచ్చరికలకు పునాదిగా యిది అనుగ్రహించబడింది. ఆ లేఖన భాగం యిలా ప్రారంభమౌతుంది,

> సహోదరులారా, యేసుమనకొరకు ప్రతిష్టించిన మార్గమున, అనగా నూతన మైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, ఆయన రక్తమువలన పరిశుద్ధ స్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను, దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను,...

ఆ రచన యొక్క "సిద్ధాంతసంబంధమైన" సందేశం ఈ విధంగా సంక్షిప్తం చేయబడింది: (1) ప్రభువైన యేసు రక్తమునుబట్టి పరిశుద్ధ స్థలములోనికి మనము ప్రవేశింప గలుగుదుము, (2) దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు. ఆనందించడానికి ఎంతగొప్ప హేతువు! దానివెంటవచ్చే ఆశ్చర్యకరమైన హేతువు లేమో!

సంఘసభ్యులను నమ్మకంగా ఉంచడానికి నాయకులు సహాయపడాలనుకుంటే, సంఘం సరియైనట్టు బోధింపబడేలా వారు చూడవలసి వస్తుంది. సరియైనఉపదేశం మాత్రమే సరిపోదు, అయితే అది లేకుండ శిష్యునికి సహించగల పునాది ఉండదు. లోతుగా మన్నులేని నేలపై విత్తబడిన విత్తనంలా, "వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే (అతడు) అభ్యంతరపడును" (మత్తయి 13:21b).

క్రైస్తవులు బోధింపబడవలసిన సూత్రాలలో, క్రైస్తవులుగా మనం అనుభవించే సూత్రాలకు ప్రాముఖ్యత యివ్వవలసిందిగా కూడా అది చెప్పవచ్చు. మనం విలువకట్టేవాటి విషయంలో జాగ్రత్త తీసికొంటాముగదా. ఒక దానిలో నాల్గవవంతును పోగొట్టుకొనడానికి ఒకడు చింతించడుగాని, మిలియన్ డాలర్సులో నాల్గవవంతును పోగొట్టుకోకుండ అనేకమంది జాగ్రత్తపడతారు. "అమోఘమైన దేవుని కృపను" బట్టి మనకు లభించే ఆశ్చర్యకరమైన ఆధిక్యతలను మనం నిజంగా విలువ కట్టగలిగినట్టయితే, వాటిని చేపట్టు కొనియుండడంలో ఒక వేళ మనం అంత నిర్లక్ష్యంగా ఉండకపోవచ్చు.

## దేవుని చెంతకు వస్తునే ఉండడం

క్రీస్తు ద్వారా లభించే దీవెనలను గూర్చి మాట్లాడిన తరువాత (ధర్మశాస్త్రం ద్వారా ఏవి లభ్యంకావో), తప్పని సరియైన మూడు సంగతులను రచయిత తన పాఠకులకు "... దము" అనే పద ప్రయోగంతో ప్రతిదాన్ని ఉపయోగించాడు. అందులో మొదటిది, "మనస్సాక్షికి

కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయతకలిగి, యథార్థమైన హృదయములతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము" (10:22). అది తార్కికంగా వెంటాడేదేమనగా, "పరిశుద్ధ స్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది" గనుకను, "దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు" గనుకను, అది తార్కికంగా వెంటాడింది. గనుక అలాగు చేయకుండడం అవివేక మౌతుంది; యిట్టిది సీజన్ టిక్కెట్టు ఉంచుకొని ఉపయోగించకొనని దాన్ని పోలివుంది, లేదా, అంతకంటే ప్రాముఖ్యంగా, రాజుతో భోజనం చేయడానికి ఆహ్వానం వచ్చినా, దాన్ని నిరాకరించిన దాని పోలియుంది.

దేవుని కృపాసనం నొద్దకు క్రైస్తవులు ఎలా చేరాలి? హెబ్రీ. 10:22లో, నాల్గు వర్ణనలు యివ్వబడ్డాయి కాని, అవన్నీ సమాంతరాలు కావు. ఆ పదప్రయోగాల్లో ఉండే క్రియా వాచకాలు, "మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును," "నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములుగలవారమును" అనే రెండు సంపూర్ణ వర్తమానకాలంలో ఉన్నాయి. కార్యం గతంలో జరిగి దాని ప్రభావం ప్రస్తుత కాలానికి వర్తించియున్నట్టు అవి తెలుపబడ్డాయి. "గొర్రెపిల్ల యొక్క రక్తంచేత" ఈ క్రైస్తవుల "హృదయాలు గతంలో ప్రోక్షింపబడ్డాయి." మరియు వారి "శరీరాలు సహా కడుగబడ్డాయి," అంటే, వారు (క్రీస్తులోనికి) బాప్తిస్మం పొందారన్న మాట. దాన్నిబట్టి వారు వెలుపటను లోపలను కడగబడ్డారు. ఆ ప్రతిఫలం యింకా నిలిచే ఉంది. తమ బాప్తిస్మం వారిని తెచ్చిన స్థితిలో వారు యింకా నిలిచియే ఉన్నారు. వారు క్రైస్తవులు, సంఘసభ్యులు, తిరిగి జన్మించినవారు, కృపచేత రక్షింపబడినవారు.

22వ వచనంలోని మూడు, నాల్గు వర్ణనలు "యథార్థమైన హృదయముతో," "విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి" అనేవి వర్తమాన కాలాన్ని గూర్చి మాట్లాడుతున్నాయి. తాను చేయదగిన విధముగా క్రైస్తవుడు దేవుని సన్నిధికి, ఆయన అక్కడున్నాడనియు, ఆయన యిష్టపడుతున్నాడనియు, ఆయనను సమీపించవచ్చుననియు విశ్వసించి "యథార్థ హృదయము తోను," "సంపూర్ణ నిశ్చయతతోను," రావలసి యుంటుంది!

ఈ వచనం ప్రాముఖ్యమయింది యింకా ఎందుకంటే "చేరుదము" అనేది వర్తమాన కాలంలో ఉంది, అది కొనసాగించవలసినదైయుంది. అందును బట్టి, మనము "చేరుతునే ఉందము ..." అనే భావనయై అది ఉండవచ్చు. దేవుని యొద్దకు ఒక సారి రండని రచయిత తన పాఠకులను హెచ్చరించడం లేదు; కాని దేవుని సన్నిధానమునకు వస్తూనే ఉండండి అని అతడు తెలిపాడు.

గనుక, బాప్తిస్మం పొందినవారు యథార్థ హృదయంతోను దేవుని సన్నిధికి మానక వస్తూ ఉండమని ఈ లేఖన భాగం హెచ్చరిస్తూ ఉంది. అలా చేయాలంటే ప్రార్థనల ద్వారా క్రైస్తవుడు మానక మాట్లాడుతూ ఉండాలి, ఆయన వాక్యం ద్వారా తనతో దేవుని మాట్లాడనిస్తూ ఉండాలి. క్రైస్తవునికి ఎక్కువ భక్తితో కూడిన జీవితం కలిగి, దిన చర్యలతో కూడా దేవుని చెంతకు తెచ్చే కార్యకలాపాలు ఉన్నట్టయితే, అతడు పడిపోవడం అనేది జరుగదు.

## విశ్వాసాన్ని గట్టిగా చేపట్టడం

హెబ్రీ. 10:22-25లో కన్పించే తప్పనిసరియైన రెండవది "వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మనమొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము" (23 వ.). హెబ్రీలకు రచన హింసలోను శ్రమలోను ఉన్న క్రైస్తవులకు వ్రాయబడియున్నట్టుంది. ఆ సమయంలో వారికి అవసరమైనదేమి? వారికి సహింపు కావాలి (10:36; 12:7), వారికి ఓపిక కావాలి (12:1), విశ్వాసము, ప్రత్యేకించి విశ్వాస్యత అనే భావంలో వారికి కావాలి (10:39; 11). 10:23లో వారు ఒప్పుకొనిన దానిని వారి మతాన్ని, వారి విశ్వాసాన్ని "నిశ్చయముగా పట్టుకొమ్మని" రచయిత వారికి చెప్పాడు వారికి "గట్టి విశ్వాసం" - సహించే విశ్వాసం, వ్రేలాడుతూ ఉన్న విశ్వాసం, "గట్టిగాపట్టుకొని వ్రేలాడేది" - వారికి ఏమి సంభవించినాసరే వదలని విశ్వాసం వారికి అవసరంలా ఉంది.

క్రైస్తవులు నిరీక్షణను ఎందుకు "గట్టిగా చేపట్టాలి?" ఎందుకంటే, మనకు నిరీక్షణనిచ్చే దేవుడు నమ్మదగినవాడు గనుక! ఆయన తన వాగ్దానాలను నిలబెట్టుకుంటాడు! మనకు వాగ్దానం చేసిన దానిని ఆయన నెరవేర్చుతాడు. నమ్మకస్థులమైయుండడానికి ఎలాటి మేలు మనకు ఉంది?

శిష్యులు ఎదుర్కొనే శోధనలను గూర్చి నూతన క్రైస్తవులు ముందుగా హెచ్చరింప బడేలా సంఘ నాయకులు టీచింగ్ ప్రోగ్రాములద్వారా యిలాటి "గట్టి విశ్వాసాన్ని" పెంపొందింప చూడాలి. నమ్మకత్వాన్ని కొనసాగించడంలో ఎదురయ్యే కష్టాలను క్రొత్త సభ్యులకు చర్చించే క్లాసులద్వారాను, సర్వీస్ ప్రాజెక్టుల ద్వారాను వివరించి, "నిజ ప్రపంచంలో" ఆత్మసంబంధమైన అపాయాలను "క్షేమకరమైన" వాతావరణాన్ని ఉపయోగించి వివరించాలి.

## ఒకని నొకడు పురికొల్పుకొనడం

హెబ్రీ. 10:22-25లోని మూడవ తప్పని సరియైనది 24, 25 వచనాల్లో కన్పిస్తుంది. "కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమచూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము."

ఆగిపోయేవారి సమస్యకు యిది పరిష్కారపు తాళపుచెవియై యుండవచ్చు. సభ్యులైన స్త్రీ పురుషులలో ప్రతి ఒక్కరు ఆత్మసంబంధమైన అభివృద్ధియందు కొనసాగుతూ, విశ్వాస విషయములో కదిలింపబడని సమర్పణ కలిగియుండేలా సంఘ నాయకులు ఒక్కొక్కరిని హెచ్చరించాలి (గలతీ. 6:5; యూదా 21లను చూడు). అయినా నమ్మకస్థులుగా మిగిలిపోవాలంటే యితరులకు యివ్వగల ప్రోత్సాహాన్నియిస్తూ, అలా పొందుతూ ఒకరియెడల ఒకరు అక్కరకలిగి కనుపరచాలి.

ఒకరినుండి ఒకరు పొందే పురికొల్పును గూర్చి హెబ్రీ రచయిత ఆరు సత్యాలను తెలియజేశాడు: (1) అది జాగరూకతతో చేసిన ఆలోచనయొక్క ఫలమైయుండాలి. "ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము"

దాన్ని సాధించడానికి గాను అతిశ్రేష్ఠమైనదాన్ని చూడవలసిన అవసరమున్నట్టు యిది సూచిస్తుంది. (2) ఇందులో "పురికొల్పడం" చేర్చబడింది. ఒకనినొకడు పురికొల్పకొనవలెనని రచయిత అంటున్నాడు. దానికి అర్థం రేపుమని, ముందుకు త్రోయుమని, లేక ఉద్దేశం కలిగించుమని. (3) ఎక్కువైన ప్రేమకు, సత్కార్యములకు అది నడిపించాలి. క్రైస్తవులు "ప్రేమ చూపుటకును సత్కార్యములు జరిగించుటకును" ఒకని నొకడు ప్రేరేపించుకొంటూ ఉండాలేగాని, కోపానికో లేక చెడ్డ కార్యాలకో కాదు. (4) అది సంఘ కూడికల్లోను, యితర సమయాలలోను జరగాలి. "సమాజంగా కూడికను మానుకొనుటను" గూర్చి ఆ లేఖన భాగము హెచ్చరించింది; అలాటి అశ్రద్ధను ఒకరినొకరు ప్రోత్సహించుకొనేదానికి వ్యత్యాసంగా చూపింది. సంఘ కూడికలో ఏది సంభవించినా, పరస్పర ప్రోత్సాహమే ప్రతిఫలించాలి. (5) జీవితానికి అర్థం యిచ్చేచివరి సంఘటనను జ్ఞాపకం చేసికొనేటప్పుడు అది చేయబడాలి: ప్రభువు దినం, రెండవరాకడ. "ఆ దినము సమీపించే కొలది"[3] ఒకరినొకరం మరి ఎక్కువగా ప్రోత్సహించుకొంటూ ఉండాలి. (6) ఇది ప్రాముఖ్యమైనది ఎందుకంటే భ్రష్టత్వము పాపములో నిలిచియుండడానికి భయంకరమైన ఫలితాలు ఉన్నాయి (10:26–31).

పరస్పర పురికొల్పు అవసరమని కోరడం హెబ్రీ పత్రికకు యిది తొలిసారి కాదు. అరణ్యములో రాలిపోయిన ఇశ్రాయేలీయుల ఉదాహరణను ఉపయోగించిన తరువాత, యిలా అన్నాడు, "సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసము లేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి... పాపమువలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచకుండునట్లు నేడు అనబడు సమయముండగానే, ప్రతి దినమును ఒకనికొకడు బుద్ధిచెప్పుకొనుడి" (3:12, 13). ఈ లేఖన భాగంలో ఉన్న ముఖ్యమైన విశేషమేమంటే, ప్రతిదినపు హెచ్చరికను అది కోరుతుంది. సంఘకూడికల్లోనే సభ్యులు కలిసికొనడమైతే, వారు యిట్టి అవసరతను తీర్చలేనివారై యుంటారు.

భ్రష్టత్వపు అలను అరికట్టడానికిగాను ఒకరినొకరు క్రమంగా హెచ్చరించుకొని బలపరచుకొనే అవసరత ఒక ప్రోగ్రాముయొక్క మూడు భాగాలను తెలుపుతోంది.

*మొదటిది ఒకరియెడల మరొకరికున్న బాధ్యత.* ఒకరియెడల ఒకరం ప్రత్యేకించి క్రొత్తగా మారిన వారి విషయంలో బాధ్యతను అంగీకరించాలి. మనం మన సహోదరులకు కావలివారమని బైబిలు బోధిస్తుంది (గలతీ. 6:2 చూడు). ఇతరుల పట్ల సంఘనాయకులకు ప్రత్యేకమైన బాధ్యతుంది. లెక్క ఒప్పచెప్పవలసిన వారుగా వారు "ఆత్మలను కాయుదురు" (హెబ్రీ. 13:17). దానికితోడు, మంచి కుటుంబంలోని ఒక సభ్యుని పట్లమరొకరు ఎలా బాధ్యత కలిగినట్టుందురో, అలాగే సంఘ కుటుంబంలో ఒక సభ్యుని పట్ల మరొక సభ్యుడు బాధ్యతకలిగినట్లు ఉండాలి. "మనము ఒకరికొకరం అవయవములై" యున్నామని పౌలు అన్నాడు (ఎఫెసీ. 4:25బి).

*రెండవది సన్నిహిత సంబంధాలు.* క్రైస్తవులలో ఒకరికొకరు దగ్గర సంబంధాలను పెంపొందించుకోవాలి. దగ్గర స్నేహితుల యొద్దనుండి ఎక్కువ క్షేమదాయకమైన ప్రోత్సాహము లభిస్తుంది. పైగా, ఇతర క్రైస్తవులతో ఉండే దగ్గర సంబంధాన్ని బట్టే మనం నమ్మకంగా కొనసాగుతామో లేదో అనేదానికి రుజువుంటుంది.

1973లో సిడ్నీ, ఆస్ట్రేలియా మేము పనిచేసిన దానితో మొదటి అయిదు సంవత్సరాల

సంఘపు ఎదుగుదలను గూర్చి నేను పరిశోధన జరిపాను. ఇతరులకంటే మూడు గుంపులు ఎక్కువ నమ్మకంగలవారై యున్నట్టు నేను కనుగొన్నాను: (1) వారు మారిన సమయంలో సంఘంలో ఎక్కువమంది బంధువులు లేక స్నేహితులు ఉన్నవారు నమ్మకంగా కొనసాగారు. (2) వారు మార్పు చెందక ముందు దీర్ఘకాలంగా సంఘ కూడికలకు వస్తున్నవారు, మరియు (3) ఇరువైయెదేండ్ల క్రింద ప్రాయము గలవారు ఎక్కువ నమ్మకంగా కొనసాగారు. *ఈ మూడు సందర్భాల్లోకూడా, వారు బాప్తిస్మం పొందక ముందునుండి సభ్యులతో సన్నిహితమైన సంబంధాలు కలిగియున్నారు.* కొంతకాలంగా హాజరౌతున్నవారు సంఘ సభ్యులతో స్నేహబంధం కలిగియున్నారు, మరియు ఇరవైయెదేండ్ల క్రింద వయస్కులు ప్రతి శుక్రవారం రాత్రి కూడే యౌవనుల గుంపులో సభ్యులుగా ఉన్నారు.

క్రొత్తగా మారినవారు తమ స్నేహసంబంధాలను మార్పుచేసికొంటే, మారినవారుగానే వారు నిలిచియుండే అవకాశమున్నట్టు[4] – *Why Churches Grow* అనే దానిలో Flavil Yeakley, Jr., అన్నాడు. “జనులు సంఘ సభ్యులతో వ్యక్తిగత బాంధవ్యాలను నెలకొల్పుకుంటే, వారు నమ్మకంగా ఉండే అవకాశముంది”[5] ఆరు మసాలలోగా క్రొత్తగా వచ్చిన సభ్యుడు సంఘంలో ఏడుగురు స్నేహితులను చేసికోలేకపోయినట్లయితే, అతడు పడిపోవచ్చునని పరిశోధన సూచించింది.[6] అంటే, యింతకు క్రొత్తగా మారినవారు సంఘ పరిధిలో సన్నిహిత సంబంధాలను పెంచుకొనక పోయినట్లయితే, వారు పడిపోవచ్చునని తేలింది.

స్థాపించబడే బాంధవ్యం యొక్క తీరు ప్రాముఖ్యమైయుంటుంది; ఇతర క్రైస్తవులతో క్రొత్త సభ్యులకు ప్రత్యేకమైన సంబంధం ఉండాలి. ఆరాధన అయిపోయిన తరువాత “హలో” అనుకునేదానికంటే దగ్గరగా ఉండే సంబంధం అవసరమైయుంటుంది. అది త్వరగా స్థాపింపబడాలి. ఈ బాంధవ్యాలు త్వరగా ఏర్పడక పోయినట్లయితే, మారిన వారు పడిపోయే వీలున్నట్టు పరిశోధనలు తెలిపాయి. “మొదటి ఆరు నెలలు చాల ప్రాముఖ్యమైనవి. క్రొత్త ప్రజలు ఆ కాలంలోపు సంఘంలో భాగంగా అతుకబడక పోయినట్లయితే, దొడ్డిద్వారపు మార్గములో ఉన్నట్టే.”[7] మన కూడికలలో క్రొత్తగా చేరిన సభ్యులను చూడడం ఎరగడం మాత్రమే కాదు; వారిని మనం అనుదినం హెచ్చరించాలి అది క్రమంగా ఉండాలి (హెబ్రీ. 3:13).

అవసరమైన ఈ వ్యక్తిగత సంబంధాలను మనం ఎలా నెలకొల్పుకోగలం? (1) సంఘంలోని జనులతో సంబంధమున్న ప్రజలను మనం మార్చవచ్చు. (2) ఇతరుల అవసరతల పట్ల మనం సున్నితమైన భావం కలిగియుండవచ్చు. ఒంటరితనం, పరాయితనం నవమానవుని బాధిస్తాయి. జనులు సంఘంలోనికి వచ్చినప్పుడు, కలిసియుండాలనే ఆశాభావం కలిగి తరచుగా వెదకుతారు. అది వారు కనుగొనే విధంగా మనం నిశ్చయం చేసికొందాం. (3) ఎన్ని సార్లు కలవడానికి వీలుంటే, క్రొత్తగా మారిన వారితో అన్నిసార్లు కలిసే విధానాన్ని స్థిరపరచుకుందాం. నేనొక శ్రేష్ఠమైన ఉపదేశకునిగా అతడొక నేర్చుకునే వాడుగా ఉండగలిగితే, అది మేము కలిసికొనే ఒక పాయింట్ అయ్యుంటుంది. అది మా యిరువురిని ఒక తాటితో బంధిస్తుంది. మా యిద్దరికి పిల్లలున్నా, యిద్దరం ఒకే స్థలంలో పని చేసినా, ఒకే విధమైన వినోదపు కాలక్షేపం ఉన్నా అలవాట్లున్నా మేము కేవలం ఒక చోటనే కలిసికొనేవారం కాము, అయా చోట్ల మేము కలిసికొంటాం. ఆ విధంగా మేము అయిదు తాళ్లతో బంధింపబడి

యుంటామన్నమాట. ఈలాటి వ్యక్తిగతమైన సంబంధం, ఉపదేశకుడు విద్యార్థి అనేఒక సంబంధంకంటే ఎక్కువైనదై క్రొత్తగా మారిన వ్యక్తి నమ్మకంగా ఉండడానికి దోహదం చేస్తుంది. (4) ఎంత ఎక్కువ మంది సభ్యులతో పరిచయం గలిగియుండగలడో, క్రొత్తగా వచ్చిన వ్యక్తిని అందరితో పరిచయం చేయడానికి మనం సహాయపడవచ్చు. (5) ఆతిథ్యం చేస్తూ, సహవాసంయొక్క అవసరతను నొక్కి చెప్పవచ్చు; మనం కలిసి భోజనం చేయడంవలన వ్యక్తిగతమైన మన బాంధవ్యాలు గట్టిపడవచ్చు. (6) సాధ్యమైనంత శీఘ్రముగా సంఘ కార్యక్రమాల్లోనికి వారిని ప్రవేశపెట్టవచ్చు – బైబిలు తరగతులకు హాజరవ్వడం, ఆరాధనల్లో నడిపించడం, సంఘపు బిజినెస్ మీటింగుల్లోనికి దించడం, యితర సభ్యులతో కలిసి పని చేయడం వంటి వాటిలో వారికి స్థానం కల్పించవచ్చు. మనం కలిసి పనిచేసేకొలది మన వ్యక్తిగత బాంధవ్యాలు బలపడతాయ్.

*సభ్యులందరిని నమ్మకస్థులుగా నిలపడానికిగాను ప్రోగ్రాంలో మూడో భాగం అపనమ్మకంగా ఉంటున్న వారిని వెంటనే వెదకడం.* మనలో ఒకరి యెడల మరొకరికి ఉన్న బంధం ఎలాటిదంటే పోరాటం లేకుండ మన బంధకాలు తెంపబడడానికి సమ్మతించకూడదు. తప్పిపోయిన వారిని తోడుకొని రమ్మని బైబిలు మనలను కోరుతుంది. “సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడును సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచి దారికి తీసికొని రావలెను …” (గలతీ. 6:1; RSV; యాకోబు 5:19, 20ని కూడా చూడు).

త్రోవతప్పి తిరిగే వారిని వెదకే బాధ్యత మాత్రమేగాక, వారిని వెంటనే వెదకడం అవసరమైయుంటుంది (అది రెండు సవత్సరాలు కాకున్న) రెండు నెలలు ఆలస్యం చేయడం బహుదీర్ఘకాలమౌతుంది! భోజన సమయంలో బల్లదగ్గర మీ చిన్న జానీ కుర్చీ ఖాళీగా ఉన్నదని నీవు ఊహించగలవా, అయినా దాన్ని గూర్చి ఎవరూ చింతింపకుండ, వెదకకుండా ఉండి, ఆరు మాసాల అనంతరం “జానీని ఈ మధ్య ఎవరైనా చూచారా? లేదా? ఎవడైన అడిగితే, మేము వానిని వెదకవచ్చునని అంటాడా?” అలాటి కుటుంబంలో ఎవడు ఉండడానికి యిష్టపడడు. సంఘం తప్పక అలాటి కుటుంబమైయుండకూడదు. కానివారు ఎవరో మనం ఎరిగియుండాలి, ఎవరిని గూర్చి అక్కర కలిగియుండాలి. మార్గం తప్పడానికి వారు ఆరంభించినప్పుడే తిరిగి వారిని తీసికొనిరావాలి.

*తప్పిపోయిన గొర్రెను వెదికే మార్గం దాన్ని వెదకవలసినంత ప్రాముఖ్యమైనది!* కొన్ని సార్లు మనము తప్పుడు తంత్రాలను ఉపయోగిస్తామేమో యనే భయంతో దాన్ని వెదకడం మానివేస్తాం. ఈ క్రింది కథ ఈ విషయాన్ని ఉదాహరిస్తుంది:

మోటైన, విద్యలేని వ్యక్తి క్రొత్తగా మారినవాడై ప్రభువు పక్షంగా బహు తీవ్రంగా ఉన్నాడు. ఏదో ఒక పనిని యిమ్మని అతడు సువార్తికుని అడిగాడు. అతనికి తగిన పని ఏదైనది తోచక, ఈ మధ్య నెలలలో నమ్మకంగా హాజరుకాని సభ్యుల జాబితాను, సంఘపు కాగితాలు, పెన్నువగైరాలనిచ్చి, “క్రమంగా సంఘానికి వచ్చేలా వారిని ప్రోత్సహించుతూ ఉత్తరాలు వ్రాయుమని సువార్తికుడు” అతనికి చెప్పాడు. క్రొత్తగా మారిన ఆ వ్యక్తి ఉత్సాహముతో ఆ పనిని చేపట్టి వెళ్లిపోయాడు. ఆ సంఘ సభ్యుడుగా ఉన్న ఒక డాక్టరు నొద్దనుండి, కొద్ది రోజుల్లోనే సువార్తికుడు ఒక ఉత్తరాన్ని పొందాడు. అందులో విషయం యిది:

ప్రియమైన సహోదరుడు జాన్సుగార్కి

హాజరవ్వడంలో నా అలక్ష్యాన్ని గురించి సహోదరుడు జార్జి వద్దనుండి నాకు ఉత్తరం అందింది. నా ఉద్యోగం యొక్క పరిస్థితిని బట్టి సమయం ఎంత తక్కువగా నాకు దొరుకుతుందో నీకు తెలుసు. అయినా, యికమీదట మంచిగా చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ మధ్యలో, నేను రాలేని ఆదివారాల చందాను యిందులో ఉంచిన చెక్కు మూలంగా పంపుతున్నాను, మిషన్ ఫండ్‌కు కొంత ఎక్కువ దానిలో చేర్చాను. నా బాధ్యతను జ్ఞాపకం చేయడానికి సహాయపడినందుకు వందనములు.

క్రీస్తునందు మీ,
డాక్టర్ జాన్ స్మిత్

గమనిక: "dirty" అనే పదంలో రెండు "t" లు లేవని, "skunk"[8] అనే పదంలో "c" లేదని దయతో సహోదరుడు జార్జిగార్కి తెలుపు.

అతి ప్రాముఖ్యమైన సంగతి ఏమంటే, తప్పిపోయిన వారిని మనం ఎలా వెదకవెళ్లాం అనేది కాదు గాని; అది చేయాలనేది అతి ప్రాముఖ్యం!

10:22-25 యొక్క మూడత తప్పని సరియైన దానిలో గుప్తమైయున్నదేమంటే - సంఘంలో "కుటుంబమనే తలంపు" సభ్యులకు కలిగేలా నాయకులు సంఘ కార్యక్రమాలను మర్చాలి (1) క్రైస్తవులు ఒకరికొకరు బాధ్యులు అన్నట్టు; (2) సభ్యుల మధ్య సన్నిహితమైన బాంధవ్యం, అందులో ప్రత్యేకించి విశ్వాసమందు బలవంతులైన వారికి, క్రొత్తగా విశ్వాసులైనవారి మధ్య ఈ బాంధవ్యాన్ని పెంపొందించాలి; మరియు (3) మానుకొనడం మొదలు పెట్టిన వెంటనే నమ్మకస్థులుకాని వారిని సందించడంలో ప్రయాసను మానకుండా కొనసాగాలి.

## ముగింపు

మానుకొనేవారి సమస్యను పరిష్కరించగోరిన సంఘ నాయకులు ఈ క్రింది లక్ష్యాలను సాధించడానికిగాను ఉపాయం పని, పెంపారచేసి, ప్రోగ్రాములను నిర్వహించవలసిందిగా హెబ్రీ.10:19-25 సూచిస్తుంది:

- ప్రతి సభ్యునికి దేవుని వాక్యము బోధింపబడేలా చూడాలి.
- దేవునికి సన్నిహితంగా చేరేలా క్రైస్తవులను వ్యక్తిగతంగా ప్రోత్సహించు.
- కష్టాలను ఎదుర్కొనేలా బలమైన విశ్వాసము పెంపారేలా ప్రతి క్రైస్తవునికి సహాయపడు.
- సభ్యుల మధ్య ఒకరినొకరు ప్రోత్సహించుకొనేలా పరిస్థితులు కల్పించు.

50 శాతం సభ్యులను పోగొట్టుకొనే "సాధారణమైన" లేక "తప్పింప వీలు కానిది" అనేదాన్ని మనం అంగీకరించ కూడదు. మనం ఎంతగా ప్రయత్నించినా, తప్పిపోయేది కొంత ఎలాగో ఉంటుంది. ప్రభువైన యేసు మహా గొప్ప బోధకుడైయున్నా, యూదా పడిపోయాడు. అయినా పడిపోవడం అనేది మనం ఒకరూలుగా ఎంచకూడదు సరిగదా. ఆ సమస్య విషయంలో మనం మొద్దుబారినవారమై యుండకూడదు.

ప్రతి క్రైస్తవుడు ప్రశస్తమైన వాడు. మనం ఒకని కూడా పోగొట్టుకో కోరం! నూరు

గొర్రెల్లో ఒకదానిని పోగొట్టుకొనిన కాపరి యొక్క కథను లుకా 15:4–6లో ప్రభువైన యేసు తెలిపారు. అతడు తృప్తిపడి యున్నాడా? “99 శాతం విజయవంతంగా ఉన్నాను, నేను ఒకే దాన్ని పోగొట్టుకున్నాను గనుక ఈ రాత్రి నేను బాగా నిదురించగలను” అని అతడనుకున్నాడా? లేదు, ఆ ఒక్క దానిని కనుపరచేవరకు ఆ కాపరి వెదకుతూనే ఉన్నాడు! ఒక గొర్రె–ఒక ఆత్మ–ప్రభువుకు అది ప్రశస్తమైనదే! ప్రతి ఒక్కరు మనకు ప్రశస్తమైన వారుగా ఉండాలి, ప్రత్యేకంగా, ఆ ఒక్కరు మనకు సహోదరుడు లేక సహోదరియు గనుక!

సూచనలు

[1]“రక్షింపబడిన వారిని రక్షింపబడినట్టుగా నిలపడం” అనే కాయ్ రోపర్, ట్రూత్ ఫర్ టుడే 11 (జూన్, 1990): 44–49 నుండి ఈ పాఠం అరువు తెచ్చుకొంటుంది). [2]హెబ్రీ. 13:1–6, యింకా యితర వచనాలు ప్రత్యేకమైన అవసరతలు, కొరతలు సంఘంలో ఉన్నట్టు సూచిస్తున్నాయ్. [3]హెబ్రీ. 10:25లోని, “ఆ దినము” అనేదానికి మిగిలిన భాగాలకు ఎలా యితర వాఖ్యానాలున్నాయో, దీనికి అలాగే యితర వ్యాఖ్యానాలు ఉన్నాయి. [4]Flavil R. Yeakley, Jr., *Why Churches Grow*, 2d ed. (Arvada, Colo.: Christian Communications, 1979), 72. [5]Ibid., 54, see also Win Arn and Charles Arn, “Closing the Evangelistic Back Door,” *Leadership* (Spring 1984): 29. [6]Cited by Arn and Arn, 29. [7]Ibid., 30. [8]ఇది నాకు ప్రియమైన కథ అయినా, దీన్ని నేను మొదటిగా ఎక్కడ చదివానో గుర్తులేదు, దీనికి కర్త ఎవరో నాకు ఏవిధమైన ఆలోచనా లేదు.